సాక్షి
రంగారెడ్డి

శుక్రవారం । 28 । ఏప్రిల్ । 2023



ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

పేదల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహించరాదని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. 8లో▸



నేత్ర పర్వం కల్యాణోత్సవం

తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో వెలసిన మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం గురువారం నేత్రపర్వంగా సాగింది. 8లో▸



'గురునానక్' ఎదుట ఆందోళన

ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట విద్యార్థుల ఆందోళన గురువారం మూడోరోజు కొనసాగింది. 8లో▸

న్యూస్‌రీల్

2న జిల్లా స్థాయీ సంఘం సమావేశం

సాక్షి, రంగారెడ్డిజిల్లా: జిల్లా స్థాయీ సంఘం సమావేశం మే 2న ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని జెడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి స్థాయి సంఘం సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు. ఉదయం మహిళా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, సాంఘీక సంక్షేమం, వైద్య ఆరోగ్యశాఖలపై, మధ్యాహ్నం రెండు గంటల నుంచి వ్యవసాయం, ప్రణాళికల విభాగాలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మోదీని గద్దె దించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

షాబాద్: నరేంద్ర మోదీని గద్దె దించకపోతే దేశం తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని, దేశం అధోగతి పాలవుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. షాబాద్, కుమ్మరిగూడ, ఎల్గొండగూడ, ఆస్పపల్లిగూడ, బోడంపహాడ్, మన్‌మర్రి, కుర్వగూడ, సర్దార్‌నగర్, కక్కులూర్, కేసారం, అంతారం, సంకెపల్లిగూడ, మల్లారెడ్డిగూడ, గోపిగడ్డ, సీతారాంపూర్, పోతుగల్ గ్రామాల్లో మోదీ హటావో దేశ్‌కో బచావో పిలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసే కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ఆపాలని, లేనిపక్షంలో మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ చేవెళ్ల నియోజకవర్గం కన్వీనర్ కె.రామస్వామి, కో–కన్వీనర్ ప్రభులింగం, మండల కార్యదర్శి ఎస్.జంగయ్య బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, చేవెళ్ల మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, మాధవి, అమృత, సహాయ కార్యదర్శి ఎంబా మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్' కేంద్రాల పరిశీలన



పరీక్షల నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఈఓ సుశీందర్‌రావు

చేవెళ్ల: తెలంగాణ ఓపెన్ ఎగ్జామ్ సెంటర్లను జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు పరిశీలించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించి ఎంఈఓ అక్బర్, ఉపాధ్యాయుల నుంచి వివరాలు ఆరా తీశారు. అనంతరం మండల విద్యాధికారి కార్యాలయాన్ని సందర్శించారు. మండల కేంద్రంలో జరుగుతున్న రెండు పరీక్ష కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మండల విద్యాధికారి అక్బర్, గుండాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ యాదగిరి, సిబ్బంది ఉన్నారు.

భగీరథుడిని ఆదర్శంగా తీసుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ

ఇబ్రహీంపట్నం రూరల్: గంగా నదిని తన తపస్సుతో భూమికి తీసుకొచ్చిన మహర్షి భగీరథుడు అని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో మహర్షి భగీరథుడి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.భగీరథుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..కష్టమైన కార్యాన్ని సాధించాలంటే భగీరథున్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ప్రమీల, బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి ఉదయ్ ప్రకాష్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'డబుల్' కల నెరవేరేదెన్నడో..!

నిధులు లేక నిలిచిన డబుల్ బెడ్రూం పనులు

- తుదిదశలో కేవలం 2,293 ఇళ్లే..
- చేవెళ్లలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి
- మిగిలిన చోట్ల పెండింగ్
- కాంట్రాక్టర్లు ముందుకు రాక ఇప్పటికీ ప్రారంభంకాని పనులు



షాద్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: డబుల్ బెడ్రూం ఇళ్లపై పేదలు భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా సుమారు లక్ష మంది దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి, టెండర్లు ఆహ్వానించి పనులు ప్రారంభించే సరికి ఖర్చులు రెట్టింపయ్యాయి. దీంతో ఇళ్ల నిర్మించేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. వచ్చిన వారు కూడా మధ్యలోనే వదిలి వెళ్లారు. ప్రస్తుతం 14 ప్రాంతాల్లో 2,293 ఇళ్ల నిర్మాణాలు తుదిదశకు చేరుకున్నాయి. పంపిణీకి సిద్ధంగా ఉండటంతో అధికారులు డిసెంబర్‌లోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. కొన్నిచోట్ల తలుపులు, కిటికీలు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా లైన్లు, విద్యుత్ వంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందుకు సుమారు రూ.22 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేసి, గత డిసెంబర్‌లోనే ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేయడంతో కొన్నిచోట్ల పనులు పూర్తి చేసి పంపిణీకి సిద్ధం చేశారు. మిగిలిన నిధులను మంజూరు చేయించి ఆయా ప్రాంతాల్లోని నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ఈ మేరకు రెండు రోజుల క్రితం జిల్లా మంత్రి సబితా రెడ్డి ఆయా నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారుల తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. పూర్తి చేసిన ఇళ్లను సాధ్యమైనంత తర్వాత లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

అర్హుల జాబితా ఎంపిక

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో భాగంగా 2016–17లో జిల్లాకు 6,777 ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చింది. ఇందుకు 274.35 ఎకరాల భూమిని కేటాయించింది. గ్రామీణ ప్రాంతాల్లో 3,977, పట్టణ ప్రాంతాల్లో 2,800 ఇళ్లు కేటాయించింది. వీటిలో 6,637 ఇళ్ల నిర్మాణానికి టెండర్లు పిలవగా, 5,380 ఇళ్లకు కొన్ని నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా, మరికొన్ని కాంట్రాక్టర్లు ముందుకు రాక ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికే నిర్మాణ పనులు పూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్నరెండు పడకల గదుల ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని నిర్ణయించింది. గ్రామ/నగర సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసే బాధ్యతను తహసీల్దార్లకు అప్పగించింది. డిసెంబర్ 9 నుంచి 21 వరకు ఆయా గ్రామాలు, పట్టణాల్లో దరఖాస్తులను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేశారు. ఇప్పటి వరకు ఒక్క చేవెళ్ల నియోజకవర్గంలో మాత్రమే లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. మిగిలిన చోట్ల ఇంకా కావాల్సి ఉంది. దరఖాస్తుదారుల్లో కోవిడ్ కారణంగా చాలా వరకు సొంతూళ్లకు వెళ్లిపోయారు. అప్పట్లో వారు ఇచ్చిన చిరునామా, ఫోన్ నంబర్లు మారిపోవడంతో మెజార్టీ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి.

పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇళ్లు ఇక్కడే..

- షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూఖ్‌నగర్‌లో 1,700 ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం పాలనా పరమైన అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం ఈ నిర్మాణాలు తుది దశలో ఉన్నాయి. వీటి కోసం 3,001 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 2,086 మంది అర్హత సాధించారు.శుక్రవారం డ్రా తీసి, లబ్ధిదారులకు ప్లాట్లను అప్పగించనున్నారు.
- మహేశ్వరం మండలం మీర్‌పేట పరిధిలో 120 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతివ్వగా, వీటిలో ఇప్పటి వరకు 80 ఇళ్లు తుది దశలో ఉన్నాయి. దరఖాస్తు దారుల్లో కేవలం 80 మంది అర్హులను గుర్తించారు.
- కొత్తూరు మండలం తిమ్మాపూర్‌లో 60 ఇళ్లకు ప్రభుత్వం పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వగా, ప్రస్తుతం ఆయా నిర్మాణాలన్నీ తుది దశలో ఉన్నాయి. 185 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 39 మంది మాత్రమే అర్హత పొందారు. నందిగామలో 120 ఇళ్లకు పాలనాపరమైన అనుమతి పొంది, తుది దశలో ఉన్నాయి. వీటికి 430 దరఖాస్తులు రాగా, 141 మాత్రమే అర్హత సాధించాయి.
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ బండరావిర్యాలలో 35 ఇళ్లు నిర్మించగా, 684 దరఖాస్తులు అందాయి. వీటిలో 54 మాత్రమే అర్హత సాధించాయి. ఇక మంచాల మండలం లింగంపల్లిలో 36 ఇళ్లకు,200 మంది దరఖాస్తు చేసుకోగా, 63 మందే అర్హత పొందారు.ఇక నోములలో 30 ఇళ్లకు 186 మంది దరఖాస్తు చేసుకోగా, 42 మంది అర్హత పొందారు.మంచాలలో 30 ఇళ్లకు 369 దరఖాస్తులు రాగా, వీటిలో 94 మాత్రమే అర్హత పొందాయి.
- రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం బైరాగిగూడలో 50 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు 159 దరఖాస్తులు రాగా, వీటిలో 9 మాత్రమే అర్హత పొందాయి. కిస్మత్‌పూర్‌లో 60 ఇళ్లకు 1,034 దరఖాస్తులు రాగా, వీటిలో 113 అర్హత పొందాయి. హమీదుల్లానగర్‌లో 20 ఇళ్లకు 147 దరఖాస్తులు రాగా, 29 అర్హత సాధించాయి.

ఇళ్ల నిర్మాణాలు, దరఖాస్తుదారులు ఇలా..

నియోజకవర్గం	మంజూరైన ఇళ్లు	దరఖాస్తులు
చేవెళ్ల	1,060	7,778
కల్వకుర్తి	645	3,038
ఇబ్రహీంపట్నం	1,200	12,904
మహేశ్వరం	392	11,484
రాజేంద్రనగర్	240	58,767
షాద్‌నగర్	3,100	3,652

కేటాయింపులు ఇలా..

- తెల్లరేషన్ కార్డు కలిగిన వారు
- లబ్ధిదారుడి భార్య పేరున మంజూరు
- కిరాయిదారులు, గుడిసెలో ఉన్నవారికి ప్రయార్టీ
- గ్రామీణ ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం, మైనార్టీలకు 7 శాతం
- పట్టణ ప్రాంతాల్లోని ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 6 శాతం, మైనార్టీలకు 12 శాతం
- దివ్యాంగులకు 5 శాతం, మాజీ సైనికులకు 2 శాతం

రెండో విడతలో 30,343 మందికి గొర్రెల పంపిణీ

జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ అంజిలప్ప



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ అంజిలప్ప

ఆమనగల్లు: జిల్లాలో రెండో విడతలో 30,343 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా.అంజిలప్ప తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని రైతువేదిక భవనంలో గురువారం శ్రీ కృష్ణ గొర్రెల కాపరుల సహకార సంఘం సభ్యులకు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అంజిలప్ప మాట్లాడుతూ.. ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 11,685 మందికి గొర్రెలు పంపిణీ చేసినట్లు చెప్పారు. రెండో విడత లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన విధంగా అన్ని ధ్రువపత్రాలు అందించాలని సూచించారు. ఆమనగల్లు మండలానికి మొత్తం 1,080 మందిని ఎంపిక చేయగా మొదటి విడతలో 400 మందికి గొర్రెలు పంపిణీ చేశామని మిగతా 680 మందికి రెండో విడతలో పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం యాదవులు, గొర్రెల కాపరుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సదస్సులో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ కృష్ణయాదవ్, శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు పర్వతాలు యాదవ్, మండల పశువైద్యాధికారి డా.విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకానికి ఇర్విన్ పాఠశాల ఎంపిక



ఇర్విన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

ఆమనగల్లు: మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 'ప్రైమినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా' (పీఎంఎస్ఆర్‌హెచ్ఐ) కింద ఎంపికైంది. రాష్ట్రంలో 543 పాఠశాలలను ఎంపిక చేయగా ఇందులో మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన పాఠశాలకు ఏటా రూ.40 లక్షల చొప్పున ఐదేళ్లకు రూ.2 కోట్ల నిధులు మంజూరవుతాయి. ఈ నిధులతో పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు, వసతుల కల్పన చేపట్టనున్నారు. పాఠశాల ఎంపికపై గ్రామ సర్పంచ్ పుష్పలత, ఎంపీటీసీ కొప్పుల తిరుపతమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్ హర్షం వ్యక్తం చేశారు.

2 నుంచి సదరం శిబిరాలు

ఇబ్రహీంపట్నం: మొదటి త్రైమాసిక (జనవరి, ఫిబ్రవరి, మార్చి) వరకు స్లాట్ బుక్ చేసుకున్న వారికి సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఓ ప్రభాకర్ తెలిపారు. వికలాంగత్వ పరీక్షల కోసం మీ సేవ ద్వార స్లాట్ బుక్ చేసుకొన్న వారు మే 2 నుంచి 30 వరకు కొండాపూర్ జిల్లా అస్పత్రి, వనస్థలిపురం ఏరియా ఆస్పత్రుల్లో నిర్వహించే క్యాంపులకు హాజరుకావాలని అన్నారు. కొత్తగా వికలాంగత్వ పరీక్షలకు, పరిమిత కాలానికి సదరం సర్టిఫికెట్ కలిగిఉన్న వారు మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. శారీరక వికలత్వం, మానసిక వికలత్వం, బుద్ధిమాంద్యం, అంధత్వం, వినికిడి లోపం ఉన్నవారికి మే 2, 9, 16, 23, 30 తేదీల్లో కొండాపూర్ జిల్లా అస్పత్రిలో .. వనస్థలిపురం ఏరియా అస్పత్రిలో మే 5, 19, 26 తేదీల్లో శారీరక వికలత్వం ఉన్నవారు హాజరుకావాలన్నారు. సంబంధిత వైద్య బృందం పరీక్షలు నిర్వహించి వికలాంగత్వ శాతాన్ని నిర్ధారించి సదరం సర్టిఫికెట్‌ను అందజేస్తారన్నారు. మీ సేవలో బుకింగ్ చేసుకున్న స్లిప్, ఆధార్‌కార్డు, ఫొటో, రేషన్ కార్డు, ఓటర్‌కార్డు, వినికిడి లోపం ఉన్న ప్రభుత్వ ఈఎన్‌టీ (హైదరాబాద్) బెరా సర్టిఫికెట్, సంబంధిత డాక్టర్ రిపోర్ట్‌తో హాజరుకావాలని సూచించారు.

ఏసీ హెల్మెట్!

ట్రాఫిక్ సిబ్బందికి అధునాతన కిట్ల అందజేత

సాక్షి, సిటీబ్యూరో: రోజురోజుకూ ఎండ మండిపోతోంది. మండుటెండల్లో ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై విధులు నిర్వర్తించడమంటే ఆషామాషీ వ్యవహారం కాదు. వడగాలి, ఉక్కపోత శరీరం వేడెక్కిపోతుంది. దీని నుంచి ఉపశమనం కలిగించేందుకు రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ సిబ్బందికి ఏసీ హెల్మెట్లు అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు గురువారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ ఆఫీసులో ట్రాఫిక్ సిబ్బందికి ఏసీ హెల్మెట్లను అందించారు. ప్రయోగత్మకంగా అయిదు హెల్మెట్లను మాత్రమే ఆర్డర్ ఇచ్చామని.. వాటి పని తీరును విశ్లేషించిన తర్వాత రాచకొండ ట్రాఫిక్ సిబ్బంది మొత్తానికి అందిస్తామని సీపీ తెలిపారు. బ్యాటరీ సహాయంతో పనిచేసే ఈ ఏసీ హెల్మెట్‌ను ఒక్కసారి చార్జింగ్ చేస్తే 8 గంటలు పనిచేస్తుంది. రూ.3.2 కోట్ల విలువ చేసే అత్యాధునిక ఉపకరణాలను కూడా ట్రాఫిక్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వేసవిలో ఎండ తీవ్రత నుంచి రక్షించుకునేలా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ వి.సత్యనారాయణ, ట్రాఫిక్–2 డీసీపీ డి. శ్రీనివాస్, ఏసీపీలు ఎస్‌వీ. హరికృష్ణ, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ నకిలీ టికెట్ల గుట్టురట్టు

- ఆరుగురు నిందితుల అరెస్ట్



పోలీసుల అదుపులో నిందితులు

ఉప్పల్: నకిలీ ఐపీఎల్ టికెట్లు తయారు చేసి విక్రయించిన కేసులో ఆరుగురు నిందితులను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ రెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. నల్గొండ జిల్లా, చిట్యాలకు చెందిన గోవర్ధన్‌రెడ్డి(నాచారంలో నివాసం ఉంటూ ఇఫోని – ఈవెంట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఏజెన్సీలో సబ్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి మ్యాన్ పవర్‌ను ఏర్పాటు చేసేందుకు అతను హిమాయత్‌నగర్‌కు అఖిల్ అహ్మద్, మహ్మద్ ఎజాజ్, పార్శిగుట్ట ప్రాంతానికి చెందిన పిఎం వంశీ, బహదూర్‌పురకు చెందిన మహ్మద్ ఫహీం,చంగిచర్లకు చెందిన శ్రావణ్‌కుమార్ పనిలో పెట్టుకున్నాడు. రెండు మ్యాచ్‌లు ముగిసిన అనంతరం టికెట్ల బార్ కోడ్‌లను పరిశీలించిన వారు వాటిని కాపీ చేసి నకిలీ టికెట్లు ముద్రించాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో శాంపిల్‌గా కొన్ని తయారు చేసి విజయం సాధించారు.

పథకం ప్రకారం..

అఖిల్ ఆహ్మద్ అక్రిడేషన్ బార్‌కోడ్‌ను కాపీ చేసి వాట్సాప్‌లో వంశీకి పంపాడు. అతను చిక్కడపల్లిలో జిరాక్స్ సెంటర్ నిర్వహిస్తున్న మహ్మద్‌ఫహీంకు చేరవేశాడు. వాటి ఆధారంగా ఐపీఎల్ మ్యాచ్‌కు సంబందించిన నకిలీ టికెట్లను తయారు చేసి వాటిపై బార్ కోడ్‌లను ముద్రించారు. ఈ నెల 18న సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ సంబంధించి 200 లకు పైగా రూ.1000, రూ.1750, రూ.2500 విలువైన టికెట్లను ముద్రించి విక్రయించినట్లు పోలీసులు తెలిపారు.

అనుమానం వచ్చింది ఇలా..

ఒకే బార్ కోడ్‌తో వందల సార్లు ఎంట్రీలు ఉండటంతో టికెట్ల విక్రయించే పేటీఎం సంస్థ ప్రతినిధులకు అనుమానం వచ్చింది. దీంతో తమ కంప్యూటర్ల స్కానింగ్ మెషిన్లను పరిశీలించి బీసీసీఐ ప్రతినిధులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది ఉప్పల్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి కంప్యూటర్, ప్రింటర్, అక్రిడేషన్ కార్డులు, 68 ఫేక్ టికెట్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.



పార్కింగ్ బాదుడు

మెట్రో చార్జీల కంటే పార్కింగ్ రుసుమే ఎక్కువ

- షాపింగ్ సెంటర్ల వద్ద పార్కింగ్ ఫీజు
- అదనపు భారంతో ప్రయాణికుల బెంబేలు
- పైకప్పు లేక ఎండలో దెబ్బతింటున్న బండ్లు
- కొరవడిన ఉచిత పార్కింగ్ సదుపాయం

సాక్షి,, సిటీబ్యూరో: మెట్రో స్టేషన్లలో వాహనాల పార్కింగ్ రుసుము ప్రయాణికులను బెంబేలెత్తిస్తోంది. మెట్రో చార్జీలను మించిపోయే విధంగా పార్కింగ్ రుసుము వసూలు చేస్తున్నారు. సొంత వాహనాల్లో మెట్రో స్టేషన్‌కు చేరుకొనే వారికి ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించనున్నట్లు మొదట్లో ప్రకటించిన మెట్రో రైల్ అనంతరం ఆ ప్రతిపాదనను పక్కన పెట్టేసింది. అన్ని స్టేషన్ల వద్ద పార్కింగ్ నిర్వహణను ప్రైవేట్ స్థలాలకు అప్పగించింది. తాజాగా మెట్రోకు చెందిన మాల్స్ వద్ద సైతం పార్కింగ్ ఫీజు వసూళ్లకు దిగడం గమనార్హం. దీంతో ఇటు మెట్రో స్టేషన్ వద్ద బండి నిలపాలన్నా, అటు మెట్రో మాల్స్ వద్ద పార్కింగ్ చేయాలన్నా వాహనదారులు వెనుకంజ వేస్తున్నారు. మరోవైపు గంటలు, నిమిషాల లెక్కల్లో తేడాలు చూపుతూ అడ్డగోలుగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి.

ఇష్టారాజ్యంగా వసూళ్లు

- ప్రతి రోజు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మెట్రో స్టేషన్ల వద్ద పార్కింగ్ సదుపాయం ఉంటుందని ప్రకటించారు. ఆదివారం మాత్రం మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 8 గంటల వరకే పార్కింగ్ సదుపాయం ఉంటోంది. కొన్ని చోట్ల రాత్రిపూట సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, దీంతో అక్కడ బండి పెట్టాలంటే వెనకడుగు వేయాల్సి వస్తోందని దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన శ్రీకాంత్ చెప్పారు. ద్విచక్ర వాహనాలకు మొదటి రెండు గంటలకు రూ.10 తీసుకోవాలి. కానీ ఒక్క నిమిషం దాటినా సరే మూడో గంట కింద లెక్కించి రూ.15 వసూలు చేస్తున్నారు.
- రెండు నుంచి మూడు గంటల వరకు రూ.15, మూడు నుంచి నాలుగు గంటల వరకు రూ.20 చొప్పున తీసుకోవాలి. కానీ.. రూ.25 వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
- వాహనదారులు 'పార్క్ హైదరాబాద్' యాప్ ద్వారా ముందే పార్కింగ్ ఫీజు చెల్లించి వాహనాలను నిలిపే సదుపాయం ఉంది. కానీ చెల్లించినట్లుగా తమకు ఎలాంటి సంకేతం రాలేదనే అంశాన్ని సాకుగా చూపుతూ అదనంగా వసూలు చేస్తున్నారు.
- సాంకేతిక కారణాల దృష్ట్యా తరచుగా ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నట్లు పార్కింగ్ సిబ్బంది తెలిపారు. ద్విచక్ర వాహనాలకు నెలకు రూ.525 చొప్పున చెల్లించి పార్కింగ్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. రెగ్యులర్‌గా రాకపోకలు సాగించేవారికి ఇది ప్రయోజనమే. కానీ యాప్ ద్వారా చెల్లించిన డబ్బులు నిర్వాహకుల ఖాతాలో జమకావడంలో జాప్యం నెలకొంటుంది. దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ఫిర్యాదు ఇలా..

మెట్రో స్టేషన్లలోని పార్కింగ్ స్థలాల్లో తలెత్తే ఇబ్బందులపై వాహనదారులు : **73311 19980** నంబర్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

మాల్స్ వద్ద ఇలా..

మెట్రోకు చెందిన స్థలాల వద్ద ఏర్పాటు చేసిన మాల్స్ ముందు వాహనాల పార్కింగ్ సైతం తాజాగా ఫీజులను నిర్ణయించారు. 12 గంటల కంటే ఎక్కువ సమయం పార్కింగ్ చేస్తే ద్విచక్రవాహనాలకు రూ.75 చొప్పున కార్లకు రూ.150 చొప్పున ఫీజు తీసుకుంటారు. 4 గంటలు దాటితే ద్విచక్ర వాహనాలకు రూ.25, కార్లకు రూ.75 చొప్పున చెల్లించాలి. ఒక గంటకు ద్విచక్ర వాహనాలకు రూ.10, కార్లకు రూ.30 చొప్పున తీసుకుంటారు. చాలాసార్లు మెట్రో చార్జీల కంటే పార్కింగ్ చార్జీలే ఎక్కువవుతున్నాయని ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఏదీ భరోసా...

ప్రతి మెట్రో స్టేషన్‌లో పెద్ద సంఖ్యలో వాహనాలను పార్కింగ్ చేస్తున్నప్పటికీ సరైన సదుపాయాలు ఉండడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చాలాచోట్ల పార్కింగ్ పై కప్పులు లేవు.రోడ్డుకు రెండు వైపులా ఎండలో వాహనాలను నిలుపుతున్నారు.దీంతో బండ్లు దెబ్బతింటున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉప్పల్, హబ్సిగూడ, జేబీఎస్, ఎర్రగడ్డ, కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు, ఎల్‌బీనగర్, మూసారాంబాగ్, అమీర్‌పేట్ తదితర చోట్ల వాహనాలకు రక్షణ లేకుండాపోయింది.

ఓయూలో జాతీయ విద్య ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో 24వ జాతీయ విద్య ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభమైంది. గురువారం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఈసీ డైరెక్టర్ ప్రొ.జగత్ భూషన్ నడ్డ అధ్యక్షత వహించగా సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల జ్యోతి వెలిగించి ఫిల్మ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. సార్వత్రిక, దీర్ఘకాలిక ఆకర్షణలో నిర్మించిన విద్యా చిత్రాలు విద్యార్థుల మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయని శేఖర్ కమ్ముల అన్నారు. ఉన్నత విద్యాభ్యాసానికి ఫిల్మ్ డాక్యుమెంటరీలు ఎలా ఉపయోగపడతాయో, ఫిల్మ్ ఫెస్టివల్ వివరాలను ప్రొ.జగత్ భూషన్ నడ్డ వివరించారు. దేశవ్యాప్తంగా 193 చిత్రాలు పోటీ పడగా 13 సినిమాలు అవార్డులకు ఎంపికైనట్లు చెప్పారు. 28, 29 తేదీల్లో ఓయూ క్యాంపస్ దూరవిద్య కేంద్రం ఆడిటోరియంలో ఉదయం 9 నుంచి 1 గంట వరకు చిత్రాలను ప్రదర్శించనున్నట్లు వివరించారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు ఉచితంగా సినిమాలు చూడొచ్చని, భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొ.రవిందర్, ఈఎంఎంఆర్‌సీ డైరెక్టర్ ప్రొ.మృణాళిని పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జయలక్ష్మి

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: పేదల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది నిర్ల క్ష్యంగా వ్యవహించరాదని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. గురువారం షాద్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నియోజకవర్గం లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం పీహెచ్‌సీలకు సరిపడా మందులు సర ఫరా చేస్తోందన్నారు. వాటిని ఎప్పటికప్పుడు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు అందజేయాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి బీపీ, షుగర్ ఉన్న వారిని గుర్తిం చి వారికి మందులను అందజేయాలన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రతిరోజూ చాలా మంది చికిత్స నిమిత్తం వస్తుంటారని, వారికి నర్సులు బీపీ, షుగర్ పరీక్షలను చేయాలని సూచించారు. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్లు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం శ్రీకి కొత్తపేట పాఠశాల ఎంపిక

కేశంపేట: మండలంలోని కొత్తపేట జెడ్పీహెచ్ఎస్ ప్రధాన మంత్రి శ్రీ పథకానికి ఎంపికైనట్లు ఆ పాఠ శాల ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా పాఠశాలకు సంవత్సరానికి రూ. 40 లక్షల చొప్పున ఐదేళ్ల పాటు 2 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. పాఠశాల పీఎం శ్రీకి ఎంపిక కావడంపై మండల విద్యాధికారి మనోహర్, పీఆర్టీయూ మం డల అధ్యక్షుడు శ్రీనివాస సాగర్, కార్యదర్శి కరుణాకర్‌గౌడ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

యువతి అదృశ్యం

పహాడీషరీఫ్: యువతి అదృ శ్యమైన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. ఉమర్ కాలనీకి చెందిన మహ్మద్ అస్లాం కుటుంబ సభ్యులంతా బుధవారం రాత్రి భోజనాలు చేసి పడుకున్నారు. గురువారం ఉదయం లేచి చూడగా అతని కుమార్తె నగ్మా బేగం (20) కనిపించలేదు. ఆమె ఫోన్ నంబర్‌కు కాల్ చేయగా స్విచ్ఛాఫ్ చేసిఉంది. అంతటా వెతికినా ఆచూకి లభించలేదు. అస్లాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



నగ్మా బేగం (ఫైల్)

అడ్రస్ లేదు.. పేరూ తెలియదు

- నగర వ్యాపారులపై అహ్మదాబాద్‌లో కేసు
- అక్కడి హోల్‌సేల్ వ్యాపారికి రూ.19 లక్షలు టోకరా
- విక్రయించాక చెల్లించే పద్ధతిలో వస్త్రాల కొనుగోలు
- కొంత మొత్తం చెల్లించి మిగిలింది కాజేసిన ఇరువురూ
- దర్యాప్తు కోసం నగరానికి వచ్చివెళ్లిన ప్రత్యేక బృందం

సాక్షి, సిటీబ్యూరో: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన హోల్‌సేల్ వస్త్ర వ్యాపారికి టోకరా వేసిన ఇద్దరి హైదరాబాదీలపై అక్కడి కలుపూర్ పోలీ సులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వీరిరువురు రెడీమేడ్ వస్త్ర వ్యాపారం పేరుతో నగరంతో పాటు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు వస్త్రాలు సరఫరా చేయించుకుని దాదాపు రూ.19 లక్షల మేర ఎగ్గొట్టారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన అధికారులు నిందితులకు నోటీసులు జారీ చేయడానికి బుధవారం సిటీకి వచ్చి విఫల యత్నం చేసింది. అహ్మదాబాద్‌లోని ప్రేరణ తీర్థ్ దేరాసర్ ప్రాంతానికి చెందిన చేతన్ భాటియా అక్కడి కలుపూర్ ప్రాంతంలో జీఎం ఎంటర్‌ప్రైజెస్ పేరుతో హోల్‌సేల్ వస్త్ర వ్యాపారం చేస్తున్నారు. 2018లో ఆయన సంస్థకు వెళ్లిన పునీత్, మహేష్ తాము హైదరాబాద్‌కు చెందిన రెడీమేడ్ వస్త్ర వ్యాపారులమంటూ పరిచయం చేసుకున్నారు. వీరి మాయమాటలు నమ్మిన భాటియా వారికితో వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. తమకు నాగ్‌పూర్‌లోనూ ఓ బ్రాంచ్ ఉందని చెప్పిన ఇరువురూ తమకు ఆర్డర్ ప్రకారం వస్త్రాలు పంపా లని, అవి విక్రయించిన తర్వాత గరిష్ఠంగా ఆరు నెలల్లో చెల్లింపులు చేస్తామని భాటియాను కోరారు. దీనికి అంగీకరించిన ఆయన అప్పటి నుంచి వస్త్రాలు పంపిస్తున్నాడు. తొలుత 2018లో రూ.30.85 లక్షల విలువైన వస్త్రాలు సరఫరా చేయగా... రూ.21.2 లక్షలు మాత్రమే చెల్లింపులు జరిగాయి. 2019 ఫిబ్రవరి 25న నాగ్‌పూర్‌కు రూ.18.05 లక్షల విలువైన వస్త్రాలు సరఫరా చేశారు. దీని నుంచి రూ.8.73 లక్షలు మాత్రమే చెల్లించారు. ఆపై కరోనా ప్రభావంతో అమలులోకి వచ్చిన లాక్‌డౌన్ పేరు చెప్పి నగదు చెల్లింపునకు కొంత సమయం కావాలని కోరారు. ఇందుకు అం గీకరించిన భాటియా గతేడాది చివరి వరకు మిన్న కుండిపోయారు. 2022 డిసెంబర్ నుంచి తనకు రావాల్సిన డబ్బు కోసం పునీత్, మహేష్‌లను ఎన్ని సార్లు అడిగినా ఇద్దరూ పట్టించుకోవట్లేదు. గత ఫిబ్రవరి నుంచి వీరి ఫోన్లు కూడా స్విచ్ఛాఫ్ రావడంతో అనుమానించిన ఆయన కలుపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోసం, నమ్మక ద్రోహం ఆరోపణలపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో నిందితులకు నోటీసులు జారీ చేసేందుకు ఓ ప్రత్యేక బృందం బుధవారం నగరానికి వచ్చింది. అయితే వారి పూర్తి వివరాలు, చిరునామా భాటియా అందించలేకపోవడంతో పాటు ఫోన్లు సిచ్ఛాఫ్ చేయడంతో సాధ్యం కాలేదు. దీంతో ఇక్కడి నుంచి కలుపూర్ పోలీసులు నాగ్‌పూర్ వెళ్లారు. నిందితులు ఏ సందర్భంలోనూ తమ చిరునామా భాటియాకు తెలియనీయలేదు. తమ పేర్లతో ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలకే వస్త్రాల పార్శిల్ పంపమని భాటియాకు చెప్పేవారు. ఆ రసీదు వాట్సాప్ ద్వారా పొందేవాళ్లు. వారే స్వయంగా ఆయా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలకు వెళ్లి పార్సిల్స్ తెచ్చుకునే వాళ్లు. కనీసం ఆ ఇద్దరి పూర్తి పేర్లు కూడా భాటియాకు తెలియకుండా జాగ్రత్తపడ్డారు. ఈ కారణంగానే నిందితుల ఆచూకీ కనిపెట్టడం అహ్మదాబాద్ పోలీసులకు కష్ట సాధ్యంగా మారింది.

నేత్రపర్వం మల్లికార్జునుడి కల్యాణోత్సవం

చంద్రధనలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: మండలంలోని చంద్రధన గ్రామం లో వెలసిన మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం గురువారం నేత్రపర్వంగా సాగింది. బ్రహ్మోత్స వాల్లో భాగంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున వేద పండితులు విఠల్ జీ, శివానంద్‌లు మంత్రోచ్చార ణల మధ్య ముత్యాల తలంబ్రాలతో పార్వతీదేవి సమేత మల్లికార్జునస్వామి కల్యాణం కన్నుల పండు వగా సాగింది. అంతకుముందు మహిళలు బోనా లతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను పాట్లేళ్ల ఎడ్ల బండిపై ప్రతిష్ఠించి బాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. కల్యాణోత్సవ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సర్పంచ్ కుమార్ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాత గురువులు కే మల్లయ్య, వార్డు సభ్యులు రాణి, రాజు, వెంకటేశు, రేణుక, యాదయ్య, కృష్ణవేణి, యాదగిరి, సునీత, ప్రసాద్, భగవంతు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

జైలు నుంచి విడుదల కోసం మాన్యువల్ మారుస్తారా?

సాక్షి, సిటీబ్యూరో: తెలుగు దళిత ఐఏఎస్ అధికారి జి.కృష్ణయ్య హత్య కేసులో జీవిత ఖైదు అనుభవి స్తున్న బీహార్ మాజీ ఎంపీ గ్యాంగ్‌స్టర్ ఆనంద్ మోహన్‌ను జైలు నుంచి విడుదల చేసేందుకు మాన్యువల్ మార్చడం దారుణమని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఆనంద్ మోహన్ విడుదల కోసం జైలు మాన్యువల్‌లో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మార్పులు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిపై బీహార్ ఐఏఎస్ అధికారులు ప్రశ్నించకపో వడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు క్రిమిన ల్స్‌ను విడిచిపెట్టే ప్రభుత్వంపై ప్రజలకు ఏం నమ్మకం ఉంటుందని ప్రశ్నించారు.

'గురునానక్' ఎదుట మూడో రోజూ విద్యార్థుల ఆందోళన



కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న గురునానక్ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: పట్టణ సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట విద్యార్థుల ఆందోళన గురువారం మూడోరోజు కొనసాగింది. యూనివ ర్సిటీగా గుర్తింపు పొందినట్లు ప్రచారం చేయడంతో సుమారు 4 వేల మందికిపైగా విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. ఎలాంటి ఐడీ కార్డులు, ఫీజు రసీదులు ఇవ్వకుండా అడ్మిషన్లు చేపట్టినట్లు విద్యా ర్థులు ఆరోపిస్తున్నారు. గురునానక్ యూనివర్సిటీ అనుమతులు రాకుండా ఎలా అడ్మిషన్లు తీసుకుం టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళ నకు ఎస్ఎఫ్ఐ మద్దతుగా నిలిచింది. గురు నానక్ యూనివర్సిటీ పేరు చెప్పి యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసిం దని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్ మండిపడ్డారు. యూనివర్సిటీ అనుమతులు లేకుండా కోట్లాది రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేసి మోసం చేసిందన్నారు. గురునానక్ యూనివర్సిటీ బిల్లును గవర్నర్ ఆమోదించకముం దే ఆ పేరుతో అడ్మిషన్లు ఎలా తీసుకుంటారని నిలదీశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసు బలగాలను మోహరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ అధ్యక్షుడు నందకిషోర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినయ్, జిల్లా కార్యదర్శి రంజిత్ తదిత రులు పాల్గొన్నారు.

పశువులకు గడ్డి వేసేందుకు వెళ్తూ..

గుర్తుతెలియని వాహనం ఢీకొని బాలుడి మృతి

కొత్తూరు: పొలం వద్ద పశువులకు గడ్డి వేసి వస్తానని వెళ్లిన ఓ బాలుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన గురువారం మండలంలోని చేగూరు రోడ్డులో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తీగాపూర్‌కు చెందిన సరిత, బాలయ్య కుమా రుడు సీ వేణు(17) పదో తరగతి చదువుతున్నాడు. గురు వారం ఉదయం ఆవులకు గడ్డి వేయడానికి వేణు ఇంటి నుంచి పొలానికి వెళ్లాడు. రోడ్డుపై వెళుతున్న క్రమంలో బాలుడిని గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వేణు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సోఫిన్ అబ్బాస్ దొరికాడు

- మానవ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో మోస్ట్‌వాంటెడ్
- 8 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

సాక్షి, సిటీబ్యూరో: అమ్మాయిలతో వ్యభిచారం, డ్రగ్స్ సరఫరా చేస్తూ పలు రాష్ట్రాల్లో దందా చేస్తున్న మోస్ట్ వాంటెడ్ నేరస్తుడు సోఫిన్ అబ్బాస్ పటేల్ ఎట్టకేలకు సైబరాబాద్ పోలీసులకు చిక్కాడు. కరుడుగట్టిన మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల సరఫరాదారుడైన సోఫిన్‌ను మాదాపూర్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ) పోలీసులు పట్టు కున్నారు. ఎండీఎంఏను సరఫరా చేసేందుకు మహారాష్ట్రలోని కొల్హాపూర్ నుంచి హైదరా బాద్‌కు వచ్చిన ఇతడిని గచ్చిబౌలిలోని వినాయ కనగర్‌లో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నింది తుడి నుంచి 8 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. అమ్మాయిలతో డ్రగ్స్ సరఫరా, వ్యభిచారం నిర్వహిస్తున్న అతిపెద్ద హైటెక్ సెక్స్ రాకెట్‌ను గత ఏడాది డిసెంబర్‌లో సైబరాబాద్ పోలీసులు ఛేదించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో 60 మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అధీమ్ అలి యాస్ అర్నవ్‌కు సోఫిన్ డ్రగ్స్, అమ్మాయిలను సరఫరా చేసేవాడు. గచ్చిబౌలి పోలీసులు నింది తులపై పిటా, ఎన్‌డీపీఎస్ చట్టాల కింద కేసులు నమోదు చేశారు.

ఆటోడ్రైవర్ చిరంజీవి మృతిపై 'సుమోటో' విచారణ

సాక్షి, హైదరాబాద్: సెల్‌ఫోన్ చోరీ కేసు విచారణ నిమిత్తం తుకారాంగేట్ పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితుడి అనుమానాస్పద మృతిపై పత్రికల్లో వచ్చిన వార్తను హైకోర్టు సుమోటో పిటిష న్‌గా పరిగణించింది. ఇందులో హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, నగర పోలీస్ కమిషనర్, నార్త్ జోన్ డీసీపీ, గోపాలపురం ఏసీపీ, తుకారాంగేట్ ఎస్‌హెచ్‌ఓలను ప్రతివాదులుగా పేర్కొంది. సీసీ ఫుటేజీ ఆధారంగా తుకారాంగేట్ పోలీసులు ఎల్బీన గర్‌కు చెందిన ఆటో డ్రైవర్ చిరంజీవి(32)ని సెల్‌ఫోన్ చోరీ కేసులో ఈనెల 25న అదుపులోకి తీసుకున్నారు. అదేరోజు రాత్రి స్టేషన్‌లో చిరంజీవికి రక్తపు వాంతులు, ఫిట్స్ రావడంతో గాంధీ ఆస్ప త్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు. తర్వాత అతను మృతి చెందాడు. అయితే పోలీసులు కొట్టిన కారణంగానే చిరంజీవి మరణించాడని అతని బం ధువులు ఆందోళన చేశారు. చిరంజీవి శరీరంపై గాయాలు ఉన్నాయని, అనుమానాస్పద మృతిగా పత్రికల్లో వచ్చిన వార్తను హైకోర్టు పిటిషన్‌గా పరిగ ణించింది. త్వరలో దీనిపై విచారణ చేపట్టనుంది.

230 కిలోల గంజాయి స్వాధీనం

రాజేంద్రనగర్: నగరంలో పోలీసు నిఘా తీవ్రతరం చేయడంతో శివారు ప్రాంతాల్లో గంజాయి దందా చేస్తున్న వ్యక్తితో పాటు కొనుగోలు చేస్తున్న వ్యక్తిని రాజేంద్రనగర్ ఎస్ఓటీ, షాబాద్ పోలీసులు అదు పులోకి తీసుకున్నారు. అతడి నుంచి పెద్ద మొత్తం లో నగదు, గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి వివరాలు వెల్ల డించారు. లంబసింగి ప్రాంతానికి చెందిన కృష్ణా రావు గంజాయి సాగు చేయడమేగాక వివిధ ప్రాం తాలకు చెందిన వ్యాపారులకు విక్రయించేవాడు. రాజమండ్రికి చెందిన అతడి స్నేహితుడు కొమలి రామకృష్ణ నిజాంపేట ప్రాంతంలో టెన్నీస్ కోచ్‌గా పని చేస్తూ ఐదేళ్లుగా ఇక్కడే ఉంటున్నాడు. అతడి సహకారంతో కృష్ణారావు నగరంలోని వ్యాపారు లకు గంజాయి సరఫరా చేసేవాడు. ఈ నేపథ్యంలో దూల్‌పేట్ ప్రాంతానికి చెందిన సూర్యరాజ్‌సింగ్‌కు గంజాయి అందజేయాలని కృష్ణారావు రామకృష్ణకు సూచించాడు. దీంతో సూర్యరాజ్‌సింగ్‌కు ఫోన్ చేసిన రామకృష్ణ సిటీలో గంజాయి అందించలేనని శివారు ప్రాంతానికి వచ్చి తీసుకెళ్లాలని సూచిం చాడు. అందుకు అంగీకరించిన సూర్యరాజ్ షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైతాబాద్ గ్రామ సమీ పంలోని హోటల్ వద్దకు వచ్చాడు. రామకృష్ణ తన బంధువులకు చెందిన ఐ-20 కారులో లంబసింగికి వెళ్లి 230 కిలోల గంజాయిని తీసుకుని వచ్చాడు. దీనిపై సమాచారం అందడంతో రాజేంద్రనగర్ ఎస్ ఓటీ పోలీసులు గురువారం ఉదయం షాబాద్ పోలీసులతో కలిసి కాపుకాశారు. హైతాబాద్ వద్ద అతను సూర్యరాజ్‌సింగ్‌కు గంజాయి అప్పగిస్తుం డగా రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నారు. 230 కిలోల గం జాయితో పాటు రూ.8.50 లక్షల నగదు, బైక్, ఐ-20కారు, మూడు స్మార్ట్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలో వీరిపై ఉన్న కేసుల వివరాలు సేకరిస్తున్నామని పీడీ యాక్టు కోసం ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు డీసీపీ తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన ఎస్ఓటీ పోలీసులకు నగదు పురస్కారం అం దజేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రష్మిపెరు మల్, రాజేంద్రనగర్ జోన్ ఎస్ఓటీ డీసీపీ రషీద్, చేవెళ్ల ఏసీపీ ప్రభాకర్, ఇన్‌స్పెక్టర్లు గురువయ్య, వెం కట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏసీబీ వలలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్

చాంద్రాయణగుట్ట: రూ.2 వేలు లంచం తీసుకుం టూ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, కంప్యూ టర్ ఆపరేటర్ ఏసీబీకి చిక్కారు. గురువారం ఏసీబీ అధికారులు వివరాలు వెల్లడించారు... సివిల్ కాంట్రాక్టర్ ఉమర్ అలీ ఖాన్ పనులకు సంబంధించిన తనిఖీలు, ఆడిట్‌లో బిల్లులు సమర్పించేందుకు జీహెచ్ఎంసీ చాంద్రాయణ గుట్ట సర్కిల్-8 డీసీ (డిప్యూటీ కమిషనర్) రిచా గుప్తా రూ.2 వేలు డిమాండ్ చేసింది. దీంతో అతను ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. డీసీ సూచన మేరకు ఉమర్ అలీ ఖాన్ గురు వారం నగదును కంప్యూటర్ ఆపరేటర్ సతీష్‌కు అందజేశాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి సతీష్ ప్యాంట్ జేబులో ఉన్న రూ.2 వేలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు.

మార్కెట్‌లోకి సరికొత్త 'ఆల్-న్యూ బొలెరో

రూ.7.85 లక్షల ప్రారంభ ధరతో విడుదల...

సాక్షి, సిటీబ్యూరో: మహీంద్రా అండ్ మహీంద్రా ఆధ్వర్యంలోని నూతన అత్యుత్తమ శ్రేణి వాహనం ఆల్-న్యూ బొలెరో మ్యాక్స్‌పిక్‌ను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ వీజయ్ నక్రా మాట్లాడుతూ.. అధునాతన సాంకేతికతో, సరికొత్త ఫీచర్స్‌తో రూపొందించిన బొలెరో మ్యాక్స్‌పిక్‌ను రూ.7.85 లక్షల ప్రారంభ ధరతో విడుదల చేస్తు న్నామని తెలిపారు. అత్యుత్తమ ఇంధన సామర్థ్యం, భద్రతతో పాటు స్మార్ట్ ఇంజనీరింగ్‌ను అనుసం ధానం చేశామన్నారు. డీజిల్, సీఎన్‌జీ విభాగాల్లో కూడా ఈ నూతన శ్రేణిని తయారు చేశామన్నారు. దీని తయారీలో దేశీయ సాంకేతికతను ఉపయోగిం చి మేక్ ఇన్ ఇండియా నినాదాన్ని మరింత ముం దుకు తీసుకువెళుతున్నామన్నారు.

మేమున్నాం..

- 'పరిశీలనకు' ఠాణా మెట్లు ఎక్కనవసరం లేదు
- పని మనుషుల నియామకంలో వెరిఫికేషన్ తప్పనిసరి
- పోలీసు అధికారిక యాప్ ద్వారానూ అవకాశం
- ఇప్పటి వరకు వినియోగించుకున్న యజమానులు 605 మంది
- అవగాహన కల్పించాలని పోలీసు అధికారుల నిర్ణయం

సాక్షి, సిటీబ్యూరో: పని వాళ్లే పగవాళ్లుగా మారి యజమానుల ఇళ్లల్లోనే చోరీలు, దోపిడీలు, బంది పోటు దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరిని ఉద్యోగాల్లో నియమించుకుంటున్న వాళ్లు పూర్తి వివరాలనూ సేకరించట్లేదు. వీటిని పరిగణనలోకి తీసుకున్న హైదరాబాద్ పోలీసు విభాగం ఎవరి నైనా ఇంట్లో పనిలో పెట్టుకునే ముందు పూర్వాప రాలు సరిచూసుకోమని కోరుతోంది. దీనికోసం తమ సహాయం తీసుకోమంటున్నా పోలీసుస్టేషన్ వరకు వెళ్లాల్సి వస్తుందనే ఉద్దేశంతో అనేక మంది వెనకడుగు వేస్తూ ముప్పును కొనితెచ్చుకుం టున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు అధికారిక యాప్ 'హాక్ ఐ'లో దీనికి సంబంధించి ప్రత్యేక ఆప్షన్ ఏర్పాటు చేశారు. దాని ద్వారా తమను సం ప్రదించి సహాయం పొందవచ్చని స్పష్టం చేస్తు న్నారు. దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం చేయడానికి సిటీ పోలీసు ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తు న్నారు. హాక్ ఐ యాప్ యాక్టివేట్ చేసుకున్న వాళ్లు అందులోని 'రిజిస్టర్ విత్ పోలీసు' ఆప్షన్ ద్వారా ఈ సదుపాయం పొందవచ్చు.

- అనేక మంది తమ వివరాలను ఇందులో పొం దుపరుస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ విభాగం పనిలో పెట్టుకోబోయే వారి వివరాలు తెలిపి, వారి పూర్వాపరాలు పరిశీలించేందుకు వినియోగించుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ఆ ఆప్షన్‌లోకి ప్రవేశించిన తర్వాత పనిలో పెట్టు కోబోయే వ్యక్తి పేరు, ఫొటో ఇతర వివరాలతో పాటు అతడికి తెలిసిన (రిఫరెన్స్) మరో వ్యక్తి పేరునూ పొందుపరచాలి. ఈ వివరాలన్నీ యజమానులు సదరు ఉద్యోగార్థి నుంచే తీసు కోవాలి.
- ఇలా వచ్చిన అంశాలను క్రోడీకరించే అధి కారులు యజమానులు నివసించే ప్రాంతానికి చెందిన స్థానిక పోలీసుస్టేషన్లకు పంపిస్తారు. ఈ ఠాణాలోని సిబ్బంది వాటిని భద్రపరచడంతో పాటు ఆ వ్యక్తిపై గతంలో ఏవైనా నేరాలు ఉన్నాయా? అనే అంశాన్నీ ఆరా తీస్తారు. రిఫరె న్స్‌గా ఇచ్చిన వ్యక్తినీ పోలీసులు సంప్రదించి వివరాలు సేకరిస్తారు. ఇలా చేయడం వల్ల భవి ష్యత్తులో యజమానులు బాధితులుగా మారే అవకాశం 95 శాతానికి పైగా తగ్గుతుందని అధి కారులు చెబుతున్నారు.
- ఇటీవల కాలంలో ఇళ్లల్లో అద్దెకు దిగుతున్న వాళ్లు యజమానుల పట్ల, బయట నేరాలకు ఒడిగడుతున్నారు. ఉగ్రవాద చర్యల కోసం సిటీకి వచ్చిన వాళ్లు అద్దె ఇళ్లల్లో ఉన్న ఉదం తాలు గతంలోనూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇళ్ల యజమానులు అద్దెకు వచ్చిన వారి వివరా లను ఈ ఆప్షన్‌లో పొందుపరిచి వారి పూర్వాప రాలు సరిచూసుకోవచ్చని అధికారులు సూచిస్తు న్నారు. హాక్ ఐలో ఉన్న రిజిస్టర్ విత్ పోలీసు సదుపాయాన్ని ఇప్పటి వరకు 605 మంది వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.